విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 23 నవంబర్ 2024 పేజీలు :5 వెల : 5.00

# తెలంగాణ తల్లి విగ్రహ పనులను పరిశీలించిన సీఎం రేవంత్




**మన వార్త** తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులు స్పీడప్ అయ్యాయి. ఈక్రమంలో సచివాలయం వద్ద జరుగుతున్న పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీ లించారు.కూలీలను అప్యాయంగా పలకరిస్తూ.. పనులు జరుగుతున్న తీరు, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నా రు. డిసెంబర్ 9న సెక్రటేరియట్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.2009లో డిసెంబర్ 9నే తొలి ప్రకటన...ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు తొలి ప్రకటన వెలువడిన డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ తల్లి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాటాన్ని చూసి చలించిన యూపీఏ ప్రభుత్వం 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అప్పటి హోంమంత్రి చిదంబరం ఈ ప్రకటన చేశారు. సోనియా గాంధీ బర్త్ డే రోజున తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ఒక రూపం వచ్చింది. ఆ తర్వాత సీమాంధ్ర నుంచి వచ్చిన ఒత్తిడి నేపథ్యంలో ఆ ప్రకటన కార్యరూపం దాల్చలేదు. తర్వాత 2014లో సోనియా గాంధీ చొరవతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ఆ రోజున తెలంగాణ తల్లి విగ్రహాన్ని సెక్రటేరియట్ లో ఆవిష్కరించడంతోపాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం సంకల్పించారు.

# రూ.150 కోట్లకు ముంచిన ఆర్జే వెంచర్స్
## హైదరాబాద్‌లో మరో రియల్ స్కామ్




**మన వార్త** హైదరాబాద్ లో మరో రియల్ ఎస్టేట్ మోసం వెలుగులోకి వచ్చింది.ప్రీ లాంచింగ్ పేరిట ప్రీ ప్లాన్డ్ గా మోసం చేశారు. 600 మంది నుంచి ఏకంగా రూ.150 కోట్లు వసూలు చేశారు. ఇప్పటికే నాలుగేళ్లు అయినా ఇంతవరకు ఇసుక పేర్చింది లేదు, నిర్మాణం చేసింది లేదు. బాధితులు ఎప్పుడు అడిగినా.. ఇదిగో ఇస్తాం, అదిగో కడుతున్నాం అంటూ నమ్మబలుకుతూ వచ్చారు నిర్వాహకులు. ఇక, మోసపోయామని తెలుసుకున్న బాధితులు బషీర్ బాగ్ సీసీఎస్ ముందు ఆందోళనకు దిగారు. ఆర్జే వెంచర్స్ ఆస్తులు అమ్మి తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.హైదరాబాద్ లో వరుసగా రియల్ ఎస్టేట్ మోసాలు బయట పడుతున్నాయి. ఇప్పటికే న్యాయం చేయాలంటూ వందలాది మంది బాధితులు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. తాజాగా మరో రియల్ ఎస్టేట్ కంపెనీ దగా వెలుగులోకి వచ్చింది. తమను నిండా ముంచింది అంటూ బాధితులు బషీర్ బాగ్ సీసీఎస్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు."ఆర్ హోమ్స్ వాళ్లు మోసం చేశారు. దాని డైరెక్టర్ చక్కా భాస్కర్, చక్కా సుధారాణి దంపతులు. వీళ్లు మమ్మల్ని నమ్మించి మోసం చేశారు. ఘట్ కేసర్ దగ్గర ప్రీ లాంచ్ ఆఫర్ లో అపార్ట్ మెంట్ తీసుకున్నాం. మా తమ్ముడు, మా బాబాయ్ మేము ముగ్గురం కలిపి మూడు అపార్ట్ మెంట్లకు కోట రూపాయలు కట్టాము. ఇలా 150 మంది వరకు ప్రీ లాంచ్ ఆఫర్ లో బుక్ చేసుకున్నారు. హెచ్ఎండీఏ పర్మిషన్ వచ్చాకే డబ్బు కట్టామన్నారు. అలానే చేశాం. కానీ, ఇంతవరకు ఒక ఇటుక పేర్చింది లేదు, కట్టింది ఏమీ లేదు.మ్యూజిక్ డైరెక్టర్ కోటి లాంటి వారిని తీసుకురావడంతో మేము నమ్మాము. ఫోన్ చేసినా లిఫ్ట్ చేయరు. ఆఫీసుకి వెళ్లినా అందుబాటులో ఉండరు. గట్టిగా మాట్లాడితే బౌన్సర్లతో దాడి చేయిస్తారు. పొరపాటున కాల్ కు కనెక్ట్ అయితే.. మీ డబ్బులు ఎక్కడికీ పోవండి, మీకు ప్లాట్లు అయితే ఇస్తాం, ఇక్కడ కాకపోతే మరో చోట అయినా ఇస్తాం, మిమ్మల్ని మాత్రం మోసం చేయము అనే ముచ్చట చెబుతారు. కానీ, అక్కడ ఏ ప్రాజెక్ట్ కూడా లేదు. ఒక ఇటుక పేర్చింది కూడా లేదు. కనీసం ఒక ప్లాటు రిజిస్ట్రర్ అయింది కూడా లేదు" అని ఓ బాధితుడు వాపోయారు."నేను 35 లక్షలు కట్టాను. 2020లో నాకు 70 గజాల ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయించారు. దానికి గాను 1630 ఎస్ ఎఫ్ టీలో.. ప్లాట్ కట్టించి ఇస్తామని ఒప్పుకున్నారు. నా కూతురి కోసం ఆ డబ్బు పెట్టాను. రెండున్నరేళ్లకు ప్లాట్ ఇస్తామన్నారు. రెండున్నరేళ్లు గడిచిపోయాయి. అప్పటి నుంచి మేము ప్రయత్నం చేస్తూనే ఉన్నాం. మా డబ్బులు మాకివ్వండి అని ఎన్నోసార్లు తిరిగాము. కానీ ప్రయోజనం లేదు" అని మరో బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం సువర్ణభూమితో పాటు భారతీ డెవలపర్స్ మోసాలు వెలుగుచూసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆర్జే వెంచర్స్ మోసం బయటపడింది.

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి
## ఏసీబీ డీజీ విజయ్‌కుమార్




**మన వార్త** కొత్తగా పోలీస్ ఉద్యోగంలో చేరుతున్న కానిస్టేబుళ్లు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఏసీబీ డీజీ విజయ్ కుమార్ సూచించారు. కరీంనగర్ లోని రాంనగర్‌లోని పోలీస్ శిక్షణ కాలేజీ(పీటీసీ)లో ట్రైనింగ్ పూర్తిచేసుకున్న 1102 మంది సివిల్ కానిస్టేబుళ్లకు గురువారం అవుట్‌పాస్ పరేడ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణతో పాటు ప్రజల హక్కులను కాపాడేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు. నిస్వార్థంగా, నిజాయితీతో పనిచేసినప్పుడే పోలీసులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. శిక్షణలో ప్రతిభ కనపరచిన కానిస్టేబుళ్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.త్యాగానికి ప్రతీక పోలీసు ఉద్యోగం...కరీంనగర్ సిటీ పోలీస్ ఉద్యోగం అంటేనే త్యాగాలతో కూడుకున్నదని, కొత్తగా పోలీస్‌శాఖలో జాయిన్‌అవుతున్న కానిస్టేబుళ్లు నిజాయితీతో, అంకితభావంతో బాధ్యతలు నిర్వర్తించాలని డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డీజీ వి.బి.కమలాసన్ రెడ్డి సూచించారు. కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్‌లో రాచకొండ కమిషనరేట్‌కి చెందిన 248 మంది ఏఆర్‌కానిస్టేబుళ్ల బేసిక్‌ఇండక్షన్ ట్రైనింగ్ పూర్తిచేసుకోగా.. గురువారం అవుట్‌పాస్ పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా వీబీ కమలాసన్ రెడ్డి, కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా డీజీ, సీపీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగంలో నిత్యం సవాళ్లు ఎదురవుతాయని, వాటిని ఎదుర్కొనేందుకు నిత్యం సిద్ధంగా ఉండాలన్నారు. శిక్షణలో అద్భుత ప్రతిభ కనబరిచిన విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. అవుట్‌పాస్ పరేడ్‌కు కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు హాజరయ్యారు. కార్యక్రమంలో సీటీసీ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్, ఏసీపీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా కామెంట్ చేస్తే.. కటకటాలే...




**మన వార్త** సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర పోస్టులు, విద్వేషపూరిత, వివాదాస్పద వ్యాఖ్యలపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. శాంతి భద్రతలతోపాటు సాధారణ ప్రజాజీవనంపైనా ఇవి తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో కఠిన చర్యలకు దిగుతున్నారు.కేసులు పెట్టి కటకటాల వెనక్కి పంపిస్తున్నారు. కేవలం ఫిర్యాదులతోనే కాకుండా 'సైబర్ ప్యాట్రోలింగ్' ద్వారా సామాజిక మాధ్యమాల్లో పోస్టులపై నిఘా ఉంచి బాధ్యులపై సుమోటోగా కేసులు నమోదు చేస్తున్నారు. ఇలాంటి కామెంట్లు పెట్టి పోలీసులకు చిక్కుతున్న కేసుల్లో ఎక్కువగా విద్యార్థులు, సాధారణ ఉద్యోగులు, చిరు వ్యాపారులు ఉంటున్నారు. కేసులు నమోదయ్యాక బాధ్యుల్ని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి విచారించినప్పుడు పొరపాటున, క్షణికావేశంలో చేశామంటూ తప్పించుకుంటున్నారు.స్మార్ష్.. నిఘా నేత్రం.. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం, వర్గాల మధ్య విభేదాలు సృష్టిస్తున్న ఘటన హైదరాబాద్‌లోనే ఎక్కువగా నమోదవుతున్నట్లు జాతీయ నేర గణాంక సంస్థ- 2022 వెల్లడించింది. 19 మెట్రోనగరాల్లో హైదరాబాద్ తొలిస్థానంలో నిలిచింది. 2022లో 94, 2023లో 25, ఈ ఏడాది 20 కేసులు నమోదు చేశారు. ఓ పార్టీ నాయకుడు నచ్చలేదన్న కారణంతో అతడి వ్యక్తిత్వాన్ని కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు.. ప్రపంచంలో ఏదో ఒక మూల జరిగిన ఘటనను దృష్టిలో పెట్టుకుని ఓ వర్గాన్ని కించపరుస్తూ విద్వేషపూరిత పోస్టులు పెడుతుండటం ఇటీవల సాధారణమైంది. వాట్సాప్ గ్రూపులు, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లలో అడ్డగోలుగా కామెంట్లు చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలానికి చెందిన తాపీ మేస్త్రీ వాట్సాప్ గ్రూపులో ఓ రాజకీయ నాయకుడి మీద అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తూ పోస్టు పెట్టాడు. దీనిపై కొందరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఎల్బీనగర్‌కు చెందిన యువకుడు ఫేస్‌బుక్‌లో వచ్చిన ఓ పోస్టు చూసి ఆవేశంలో ఓ వర్గాన్ని కించపర్చేలా కామెంట్ పెట్టాడు. సైబర్ ప్యాట్రోలింగ్ ద్వారా ఈ కామెంట్‌ను గుర్తించిన పోలీసులు యువకుడి మీద కేసు నమోదు చేశారు. ముందు పోస్టులు పెట్టి తర్వాత తొలగించినా సాంకేతిక ఆధారాలతో పట్టుబడతారు కాబట్టి విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# తుఫాన్ వచ్చేసింది.. పేరు ఫెంగల్..
## ఏపీలో భారీ వర్షాలు.. తెలంగాణలో అక్కడక్కడ వాన...




**మన వార్త** తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికలు జారీ చేసింది. హిందూ మహాసముద్రంలో ఏర్పడిన తుఫాన్ కి ఫెంగల్ గా నామకరణం చేశారు. ఇక్కడ ఏర్పడిన ఉపరితల ఆవర్తనం బలపడి...తమిళనాడు తీరప్రాంతాల్లో వర్షాలు పడుతున్నాయి. ఈ అల్పపీడ నం ఆదివారం నాటికి ( నవంబర్ 24) వ తేదీ నాటికి బలపడి తుఫాన్ గా మారుతుందని యూరోపియన్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ వెదర్ ఫోర్‌కాస్ట్ తెలిపింది. ఈ తుఫానుకు ఫెంగల్ తుఫాన్ గా సౌదీ అరేబియా పేరు పెట్టింది. ఫెంగల్ ప్రభావంతో శనివారం నాటికి బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడుతుందని ఐఎండీ తెలిపింది. ఇది పశ్చిమ వాయువ్యదిశగా కదులుతూ... దక్షిణ బంగాళాఖాతంలో మధ్య భాగంలో వాయుగుండంగా మారుతుంది. దీని ప్రభావంతో ఈ నెల 26, 27 తేదీలలో కోస్తాంధ్ర ప్రాంతాలతో సహా.. తెలంగాణలో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో సంభవించబోతోన్న మూడో తుఫాన్ ఇది. ప్రస్తుతం ఈ అల్పపీడనం ఇండోనేసియాలోని సుమత్ర-అండమాన్ నికోబార్ ద్వీప సమీపంలో కేంద్రీకృతమైంది. ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో ఏపీ దక్షిణ ప్రాంతం, రాయలసీమ జిల్లాలతో పాటు పొరుగునే ఉన్న తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకల్లో ఒక మాదిరిగా వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ తెలిపింది .దేశంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో చెదురుమదురు వర్షాలు పడే అవకాశం ఉంది. తెలంగాణలో ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, మెదక్ లలో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. హైదరాబాద్ లో దట్టంగా మేఘాలు కమ్ముకొని ఒక మాదిరిగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్ లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# కరపత్రం ఆవిష్కరణ...



**గంభీరావుపేట నవంబర్ 22 (మన వార్తా ప్రతినిధి)** గంభీరావుపేట మండల కేంద్రంలో జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ శనివారం రోజున మాల -మాల -ఉపకులాల ఆత్మగౌరవ సభ ఛలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో లహరి ఫంక్షన్ హాల్ జరిగే సభ విజయవంతం చేయాలని,తెలంగాణ రాష్ట్రంలోని 30 లక్షలకు పైబడి ఉన్న మాలలు రానున్న కాలంలో విద్య ఉద్యోగ ఉపాధి సంకేతిక వ్యాపార మరియు రాజకీయ రంగాలలో ముందుకు సాగడానికి కదం తొక్కాలని మాల సమాజానికి విజ్ఞప్తి చేయుచు సిరిసిల్లలో జరుగు మాల మాల అనుబంధ కులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయగలరని మాల సమాజానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి దోసల ఉపేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రాజ్ కుమార్ మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు గంభీరావుపేట పట్టణ అధ్యక్షుడు జంగ రాకేష్ బండ నవీన్ గాదం శంకర్ పెండల బాలయ్య తోడేటి సుదర్శన్ దోసల రామచంద్రం నాందేడ్ మనోజ్ కుమార్ జక్కుల రాజు బంటు శంకర్ మద్దెల బాలరాజు నల్ల శ్రీధర్ దోసల శంకర్ దుబాసి శివరాజం తదితరులు పాల్గొన్నారు.

# చత్తీస్గడ్ సుకుమ జిల్లాలో భారీ ఎన్కౌంటర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 22 ( మన వార్తా ప్రతినిధి)** ఛత్తీస్ఘడ్‌లో రాష్ట్రంలో భారీ ఎన్కౌంటర్ జరిగినట్టు తెలుస్తుంది,సుక్మా జిల్లా లోని దండకారణ్యంలో మావోయిస్టులు సమావేశ మయ్యారనే పక్కా సమాచారంతో కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రత దళాలకు మావోయిస్టులకు మధ్య హెూరాహెూరీ ఎదురు కాల్పులు జరిగాయి.ఉదయం నుంచి కొనసాగుతున్న కాల్పుల్లో పది మంది మావోయిస్టులు మృతి చెందినట్లుగా సమాచారం అందుతోంది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశంలో భారీగా ఆయుధాలు, పేలుడు సామాగ్రిని భద్రత బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. 10 మంది మావోయిస్టులు హతం.మావోయిస్టులకు అడ్డాగా ఉన్న చత్తీస్ ఘడ్‌లోని సుక్మా జిల్లాలో మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. శుక్రవారం ఉదయం మావోయిస్టులకు భద్రత బలగాలకు మధ్య ఎదురు కాల్పులు కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్ లో పది మంది మావోయిస్టులు చనిపోయినట్లుగా తెలుస్తోంది. కాల్పులు జరుపుతున్న మావోయి స్టులను మట్టుబెట్టేందుకు పోలీస్ బలగాలు భారీగా మోహరించాయి. ఎన్కౌంటర్ కి సంబంధించిన వివరాలు కొన్ని తెలియాల్సి ఉంది.

# మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



**-ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి..**

**-నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు...**

**హుజూర్ నగర్ నవంబర్ 22 (మనవార్త)** హుజూర్ నగర్ లోని టౌన్ హాల్ లో ఎస్సీ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు అధ్యక్షతన వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సమావేశం ఏర్పాటు చేసి మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ డిసెంబర్1 న హైదరాబాద్ లో జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మాలల ఆత్మగౌరవం కోసం తమ ఉనికి కోసం పోరాడాల్సిన సమయం వచ్చిందని ఎందులో తాము తీసుకోమని మాలలు మాలల అశ్విత్వని కి ఉనికి ప్రమాదం వాటిల్లుతుంది కావున డిసెంబర్ 1 మాలల సింహ గర్జన కు విజయవంతం చేయాలన్నారు.మాలల ఐక్యాత సాటి చెప్పాల్సిన సమయం వచ్చిందని అన్నారు ఈ కార్యక్రమంలో, మాల కుటుంబ సభ్యులు,ఇట్టి మల్ల బెంజిమెన్, గొట్టిముక్కల రాములు, కోల్లపూడి దయాకర్,ఇట్టి మల్ల శీను, సప్పిడి సావిత్రి,దాసరి పున్నయ్య, పెద్ద మాలలు, కుడిచేటి ఇర్మియ, మామిడి ఇమ్మానియేల్, కోల్లపూడి ఏసురత్నం,సప్పిడి సైదులు, పాలడుగు రాజు, బొప్పన రాజు,బండి భాస్కర్, బొల్లెద్దు అరుణ్, పాశం నరసింహారావు, గొబ్బి రాము,ఇట్టి మల్ల వినోదు, మాదుగుల దశరథ్,కామల్ల రాజా, కోల్లపూడి ప్రవీణ్,కోల్లపూడి రవి రమేష్, కుడి తెట్టి జగన్, కుడిచెట్టి కళ్యాణ్,కోల్లపూడి కర్ణాకర్, ఈసం రాములు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**,గంభీరావుపేట నవంబర్ 22 మన వార్త ప్రతినిధి** గ్రామానికి చెందిన మహమ్మద్ ఆరిఫ్, 49 వేల రూపాయలు, వసీమాక్రం 40,000 వేలు గంభీరావుపేట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చేతుల మీదుగా అందజేశారు సీఎంఆర్ చెక్కులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు కి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, మల్యాల రాజ్వీర్, బంగ్లా రాజు గౌడ్, దేశెట్టి రాజశేఖర్, నుస్రత్, నాంపల్లి, లక్కం బాబు, మహబూబ్, చంద్రం యాదవ్, మాదుగుల మల్లయ్య, ప్రసాద్ రావు, లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# మహిళ కంటి శస్త్ర చికిత్సకు సహకరించిన ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్, నవంబర్ 22 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం గడి మహల్లా కు చెందిన తాహెరా బేగం అనే నిరుపేద మహిళ కంటి దృష్టి సమస్యతో ఇబ్బంది పడుతన్న విషయాన్ని మాడిగి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హర్షద్ పటేల్ జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నాయకు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన ఉజ్వల్ రెడ్డి సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి సహకారంతో బాధిత మహిళకు హైదరాబాద్ లోని గ్లోబల్ ఆసుపత్రిలో కంటి శత్రచికిత్స చేయించారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు గిరిధర్ రెడ్డి కి, ఉజ్వల్ రెడ్డి కి పూలమాల, శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ, ఆయా మండలాల నాయకులు, యూత్ కాంగ్రెస్, యన్ యస్యూఐ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

# మాదిగల విజయ గర్జన సభకు మహేష్ కుమార్ గౌడ్ కు ఆహ్వానం



**జహీరాబాద్, నవంబర్ 22 (మన వార్త):** మాదిగల విజయ గర్జన సభలో ముఖ్య అతిథులుగా పాల్గొనాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కోరినట్లు మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1 న తెలంగాణా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మాదిగల విజయ గర్జన సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల దళిత డిక్లరేషన్ లో ఎస్సి వర్గీకరణ చేస్తామని ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ప్రకటించగా, రాహుల్ గాంధీ బలపర్చారని తెలిపారు. ఎస్సి వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అందులో భాగంగానే ఉషా మేహారా కమిషన్ ను కాంగ్రెస్ వేసిందన్నారు. టీపీసీసీ ని ఆహ్వానించిన వారిలో డాక్టర్ ఏ చంద్రశేఖర్ మాజీ మంత్రి, దేవని సతీష్ మాదిగ, గజ్జెల కాంతం, ఉట్ల వరప్రసాద్, మెంటేపల్లి రాములు ఉన్నారు.

# వైరా ఎం.యల్.ఏ.శ్రీ రాందాస్ నాయక్ గారిని కలిసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 22( మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని,హేమచెంద్రాపురం(ఎదురుగడ్డ)లో వైరా నియోజకవర్గ ఎం.యల్.ఏ.అన్నయ్య కీ.శే.మాలోత్.వాల్య మరణవార్త తెలుసుకొని,వారి నివాసంలో గౌ.శ్రీ రాందాస్ నాయక్(%మీూూ%)గారిని కలిసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు,కాంగ్రెస్ జిల్లా నాయకులు,తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులు వేల్పుల.నరసింహారావు తదితరులు.

# మహబూబ్ నగర్ పట్టణం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి



ప్రభుత్వం పైన విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు.ప్రభుత్వం పైన విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు విమర్శించారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లల వార్డు లో చికిత్స పొందుతున్న మాగనూరు హాస్టల్ విద్యార్థులను ఆయన పరామర్శించారు. వైద్యులను అడిగి వారి ఆరోగ్య పరిస్థితిని, మరియు వారికి అందిస్తున్న చికిత్స గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ ను వంట సామాగ్రి ని ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులు క్రితం మాగనూరు కు చెందిన హాస్టల్ విద్యార్థులు అక్కడ హస్టల్ లో ఫుడ్ పాయిజన్ వల్ల ఆసుపత్రి లో చేరడం జరిగిందని, విద్యార్థులకు అందించిన అల్పాహారం లో ఏవో పురుగులు వచ్చాయని కొందరు కావాలని ఆసుపత్రి కి వచ్చి ఆందోళన చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఇతర అధికారులు ఆసుపత్రి కి వచ్చి క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులు పూర్తిగా కిచెన్ ను , భోజనానికి వినియోగించే వస్తువులను బియ్యం, పప్పులు అన్నింటినీ పరిశీలించడం జరిగిందని, ఆసుపత్రి లో రోగులందరికీ ఇక్కడ నుంచే ఆహారం అందిస్తుంటే కేవలం ఒకే ఒక్క విద్యార్థికి మాత్రమే పురుగులు రావడం జరిగింది అని, దానిపైన పూర్తిగా విచారణ చేస్తామని, ఒకవేళ అధికారుల తప్పిదం ఉంటే చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. వైద్యులు చాలా మంచి వైద్యం అందిస్తున్నారని, కావాలనే కొందరు ప్రభుత్వం పైన, ప్రభుత్వ యంత్రాంగం పైన విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆందోళనకరంగా ఆసుపత్రి కి వచ్చిన విద్యార్థులను అక్కున చేర్చుకుని ఆసుపత్రి లో చేర్పించుకొని, వారికి మంచి వైద్యాన్ని అందించారని, వైద్యుల కృషి వల్లనే ఆపదలో ఉన్న విద్యార్థులు ఆరోగ్యంగా బయటపడ్డారని, ఇంకా ఇద్దరు తప్ప మిగతా అందరూ కూడా పూర్తి ఆరోగ్యవంతులుగా రిపోర్ట్స్ రావడంతో వారిని పంపించారని, మిగిలిన ఇద్దరికి కూడా మంచి వైద్యం డాక్టర్లు అందిస్తున్నారని వారికి కూడా ఎలాంటి అపాయం లేదని రిపోర్టు వచ్చాక వారిని కూడా డిస్చార్జ్ చేస్తామని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే గారితో పాటు ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, సాదుల్లా ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్ ఖాజా పాష, నాయకులు ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# రాజన్న ఆలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి



**వేములవాడ నవంబర్ 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ రాజన్న ఆలయంలో రికార్డు అసిస్టెంట్ లు గా పనిచేస్తున్న పోతారం శ్రీనివాస్,వై.శివకుమార్, నీలి సుశీల్ కుమార్,తాళ్లపల్లి అజయ్ కుమార్ లకు ఖాళీగా అయిన జూనియర్ అసిస్టెంట్ పోస్టులలో పదోన్నతి కల్పించుచు ఈవో కె. వినోద్ రెడ్డి ఉత్తర్వులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్ ,పర్యవేక్షకురాలు పూజిత,సీనియర్ అసిస్టెంట్ పురాణం వంశీ మోహన్ ,లు ఉన్నారు.

# విజయ సంకల్ప మహా పాదయాత్ర ను జయప్రదం చేయండి..




**జమ్మికుంట, నవంబర్ 22( మన వార్త):** తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్ర ను విజయవంతం చేయాలని ఉద్యమకారులు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షులు ఊకంటి మల్లాచారి జమ్మికుంట లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర యువత కో ఆర్డినేటర్ అన్నం ప్రవీణ్ హాజరై మాట్లాడారు.వేములవాడ మహాశివునికి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేరాలని మొక్కుల సందర్భంగా ఈ నెల 27 వ తేదిన జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్రలో ప్రతి ఉద్యమకారుడు స్వచ్ఛందంగా పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.గత ప్రభుత్వం ఉద్యమకారుల త్యాగాల మీద పునాదులు వేసుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాడినట్లు తెలిపారు. ఉద్యమకారులను అణిచివేసిందని, ఉద్యమ గళాన్ని నొక్కి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మ్యానిఫెస్టోలో ఉద్యమకారుల హక్కును చేర్చుకొని 250 గజాల స్థలాన్ని ఇవ్వడం కోసం ముందుకు వచ్చిందని చెప్పారు. నాడు ఉద్యమంలో విద్యార్థుల పాత్ర మరువలేనిదని సబ్బండ వర్గాల ప్రజలు ఏకతాటి మీదకి వచ్చి జై తెలంగాణ అనే నినాదంతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపారని యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే చాటి చెప్పిన ఘనత ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డదని అన్నారు. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులపై అప్పటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం చిన్న చూపు చూసిందని, ఉద్యమకారులు జీవితాలను సైతం పణంగా పెట్టారని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పునాదిరాళ్లుగా ఉన్నటువంటి ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నారు. ఎంతో మంది తమ ప్రాణాలను, కుటుంబాలను వదిలి తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించారని గతాన్ని గుర్తు చేసారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ తెలంగాణ ఉద్యోగాల విజయ సంకల్ప మహాపాదయాత్ర కరీంనగర్ లోని అమరవీరుల స్థూపం నుండి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వరకు కొనసాగుతదని తెలిపారు. మహా పాదయాత్రకు హుజురాబాద్ నియోజక వర్గం నుండి ఉద్యమకారులు ఇంటికొకరుగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోబీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి, యువత రాష్ట్ర కో ఆర్డినేటర్ అన్నం ప్రవీణ్, ఊకంటి మల్లాచారి నియోజకవర్గ అధ్యక్షులు, పొట్టాల మల్లేష్, కందె మహేందర్, చింతల రాజిరెడ్డి, సంఘె గట్టయ్య, గురుకుంట్ల రాజీరు, గుడికందుల రాజయ్య, ఆరే రమేష్ రెడ్డి, గోశెట్టి సమ్మయ్య, నేరెళ్ల కుమార్, లెంకలపల్లి శరత్ కుమార్, మద్దూరి శంకరయ్య, రావుల రాజబాబు, అంజన్న, పోడేటి అనిల్ ,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి పై తనయుని దాడి..



**శంకరపట్నం:నవంబర్ 22 (మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)** ఆస్తికోసం తండ్రి పై తనయుడు దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.శంకరపట్నం మండలం అర్కండ్ల గ్రామానికి చెందిన చిగురు కనుకయ్య, కనకలక్ష్మి లకు ఇద్దరు కొడుకులు నలుగురు కూతుర్లు ఉ న్నారు.కొడుకులకు భూములు కొన్ని ఏండ్ల క్రితం పంచి ఇచ్చారు.మూడు ఎకరాల భూమిని కనుకయ్య కనకలక్ష్మీ లు పోషణ కోసం వ్యవసాయ భూమిని ఉంచుకున్నారు.ఈ భూమి కోసం చిన్న కొడుకు మహేష్ గురువారం తండ్రితో గొడవపడ్డాడు.గొడవ పడి తండ్రి పై విచక్షణ రహితంగా కర్రతో దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయ్యాయి.తీవ్ర గాయాలు అయిన కనుకయ్యను108 అంబులెన్స్ లో కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం కనుకయ్య భార్య కనుకలక్ష్మి కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**నవంబర్ 21 మన వార్త ప్రతినిధి**

కడ్తాల్ టోల్ ప్లాజా వద్ద ఇటీవల యాక్సిడెంట్లో మరణించిన తుప్పరి రాజు సిద్ది. మహేష్ ల జ్ఞాపకం గా వారి స్నేహితులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రపంచంలో స్నేహాన్ని మించిన ఆస్తి మరియు ఒకటి లేదని సూచించారు రాజు మహేష్ ఇద్దరు మంచి స్నేహితులని వారి స్నేహాన్ని గుర్తుగా ఈరోజు వారి స్నేహితులు ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి తమ స్నేహభావాన్ని చాటుకున్నారని తెలిపారు. స్నేహ విలువను మరొక్కసారి గుర్తు చేసుకున్న వారి స్నేహితులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య రైతు సమితి అధ్యక్షులు నరసింహ నాయకులు జాంగిర్ కృష్ణ అంజి రాంచందర్ నాయక్ అశోక్ శ్రీను రాజా శ్రీకాంత్ శివ రాజశేఖర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే గేటు తాత్కాలికంగా మూసివేత...




**కమలాపూర్ ,నవంబర్ 22 ( మన వార్త):**

ఉప్పల్ నుండి హసన్ పర్తి రైల్వే స్టేషన్ల మధ్య లెవెల్ క్రాసింగ్ గేట్ నెం: 09 ఇ లో అత్యవసర మరమ్మతుల కారణంగా కమలాపూర్ నుండి బావుపేట్ గ్రామాలను కలిపే రోడ్డులోని గేటు తేదీ 23-11-2024 నుండి 26 -11-2024 వరకు మూసి వేయబడుతుందని సెక్షన్ సీనియర్ ఇంజనీర్ నార్త్, కాజీపేట ఒక ప్రకటనలో తెలిపారు.

## కళాజాత వాహనాన్ని ప్రారంభించిన ఎం ఆర్ ఓ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 22( మనవార్త ప్రతినిధి)** సుజాతనగర్ మండలం, సుజాతనగర్ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల, కళాజాత వాహనాన్ని తహశీల్దార్ శిరీష జెండా ఊపి ప్రారంభించారు. విజయోత్సవ కళాజాత వాహనం మండలంలో మూడు రోజులపాటు ప్రజా పథకాలపై కళాకారుల గ్రామంలో ప్రచారం నిర్వహిస్తారని తహసిల్దార్ తెలిపారు.

## సిద్ధమవుతున్న హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్..



**హుజురాబాద్,నవంబర్22( మన వార్త):**

హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సకల సౌకర్యాలతో ప్రజలకు అన్ని విధాల ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నారు. శుక్రవారం హుజురాబాద్ క్యాంప్ ఆఫీసు పనులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరిశీలించారు. ప్రతి గదిని ఎలా డిజైన్ చేయాలో సూచించారు. ప్రజల అవసరాల నిమిత్తం క్యాంప్ ఆఫీసుకు వస్తే అన్ని విధాల ఏర్పాటు చేసేలా తీర్చిదిద్దుతున్నారు. ప్రజలతో మాట్లాడడానికి ప్రత్యేక ఆఫీస్ తో పాటు సమావేశాలు పెట్టుకునేందుకు అనుగుణంగా ఉ ండేందుకు కాన్ఫరెన్స్ హాల్ ని కూడా అత్యధికంగా తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున షెడ్ ఏర్పాటు చేసి వాహనాలను కూడా నిలిపేందుకు వీలుగా నూతన నిర్మాణం మొదలుపెట్టారని తెలిపారు. అతి త్వరలోనే హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ అన్ని ఏర్పాట్లతో ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి అవసరాలు, సమస్యలున్నా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చని కోరారు. సమస్యల కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచి నీటి ఏర్పాటుతోపాటు భోజన సదుపాయం కూడా కల్పించేలా వసతులు చేపడతామని అన్నారు.ఇకపై నియోజకవర్గ ప్రజలకు ఏ చిన్న ఇబ్బంది ఉన్న క్యాంప్ ఆఫీస్ కి వచ్చి సమస్య తెలిపితే వెంటనే ఆ సమస్య పరిష్కారం చేసేందుకు సిద్ధంగా ఉంటానని అన్నారు.


## సిద్ధమవుతున్న హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్..



**హుజురాబాద్,నవంబర్22( మన వార్త):**

హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సకల సౌకర్యాలతో ప్రజలకు అన్ని విధాల ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నారు. శుక్రవారం హుజురాబాద్ క్యాంప్ ఆఫీసు పనులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరిశీలించారు. ప్రతి గదిని ఎలా డిజైన్ చేయాలో సూచించారు. ప్రజల అవసరాల నిమిత్తం క్యాంప్ ఆఫీసుకు వస్తే అన్ని విధాల ఏర్పాటు చేసేలా తీర్చిదిద్దుతున్నారు. ప్రజలతో మాట్లాడడానికి ప్రత్యేక ఆఫీస్ తో పాటు సమావేశాలు పెట్టుకునేందుకు అనుగుణంగా ఉండేందుకు కాన్ఫరెన్స్ హాల్ ని కూడా అత్యధికంగా తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున షెడ్ ఏర్పాటు చేసి వాహనాలను కూడా నిలిపేందుకు వీలుగా నూతన నిర్మాణం మొదలుపెట్టారని తెలిపారు. అతి త్వరలోనే హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ అన్ని ఏర్పాట్లతో ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి అవసరాలు, సమస్యలున్నా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చని కోరారు. సమస్యల కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచి నీటి ఏర్పాటుతోపాటు భోజన సదుపాయం కూడా కల్పించేలా వసతులు చేపడతామని అన్నారు.ఇకపై నియోజకవర్గ ప్రజలకు ఏ చిన్న ఇబ్బంది ఉన్న క్యాంప్ ఆఫీస్ కి వచ్చి సమస్య తెలిపితే వెంటనే ఆ సమస్య పరిష్కారం చేసేందుకు సిద్ధంగా ఉంటానని అన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సిఎం సభ ముట్టడి..




**-మద్దతు తెలిపిన పలు రాజకీయ పార్టీలు...**

**కరీంనగర్,నవంబర్22( మన వార్త ప్రతినిధి):**

విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కరీంనగర్ లో జరిగే సిఎం సభ ముట్టడికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ మరియు యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదసు సంజీవ్ ఆధ్వర్యంలో పలు రాజకీయ పార్టీల మద్దతు కోరారు. ఈ సందర్భంగా వారు ప్రతిపక్ష నాయకులకు విద్యార్థుల సమస్యలు వివరిస్తూ గత 3 సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయడం లేదని దీనివలన విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేసి విద్యార్థుల ఇబ్బందులు తొలగిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచినా ఇప్పటికీ ఫీజు బకాయిలు విడుదల చేయడం లేదని తెలిపారు. మూసి సుందరీకరణ చేస్తామని ఇది చేస్తాము అది చేస్తాము అని చెప్పే ప్రభుత్వం విద్యార్థులను మాత్రం గాలికి వదిలేస్తున్నదని అన్నారు. అందుకే కరీంనగర్ లో జరిగే సిఎం సభను బీసీ సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ముట్టడిస్తామని తెలిపారు. దీనికి పలు రాజకీయ పార్టీలు వారి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు హామీచ్చారని తెలిపారు.

## రాజన్న ఆలయ ఉద్యోగికి పదోన్నతి కల్పించిన ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి



**వేములవాడ నవంబర్ 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ రాజన్న ఆలయంలో రికార్డు అసిస్టెంట్ పనిచేస్తున్న నీలి సుశీల్ కుమార్కు జూనియర్ అసిస్టెంట్ పదోన్నతి కల్పిస్తూ ఈవో కే వినోద్ రెడ్డి చేతులమీదుగా సుశీల్ కుమార్ కు జూనియర్ అసిస్టెంట్ గా ఉత్తర్వులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్ ,పర్యవేక్షకురాలు పూజిత,సీనియర్ అసిస్టెంట్ పురాణం వంశీ మోహన్ ,లు ఉన్నారు.

## సన్నాల సంబురం రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ




**-ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు...**

**శంకరపట్నం:నవంబర్ 22(మనవార్త ప్రతినిధి నేరేళ్ల సంతోష్)**

సన్నాలు పండించిన అన్నదాతల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మరో మాటను నిలబెట్టుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం.ఈ సీజన్ నుంచే కనీస మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు రూ,500 బోనస్ ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇచ్చిన హామీ మేరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుంది. రైతుల ఖాతాల్లో క్వింటాకు రూ,500 చొప్పున బోనస్ డబ్బులు జమవుతున్నాయి.ఇందుకు సంబంధించిన మెస్సేజ్ లు రైతుల మొబైల్ ఫోన్లకు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తామని ప్రకటించడంతో కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోటెత్తుతోంది.శంకరపట్నం మండలంలోని మెట్పల్లి, గద్దపాక,తాడికల్ సహకార సంఘాల పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గురువారం నాటికి 90,863 క్వింటాల్ల సన్నరకం ధాన్యం కొనుగోలు చేశారు.ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి బోనస్ ప్రకటించడంతో అత్యధికంగా సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించారు.కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి రెండు రోజుల్లో రైతుల ఖాతాలో ధాన్యం డబ్బులతో పాటు క్వింటాకు రూ..500 బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మెట్పల్లి సహకార సంఘంలో 52,523 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం కొనుగోలు చేయగా కేవలం 3,340 క్వింటాళ్ల దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేయడం గమనార్హం.మండలంలోని ఇతర కేంద్రాల్లో సైతం సన్నరకం ధాన్యం ఎక్కువ శాతం కొనుగోలు చేశారు.

## అధికారుల అండతో విచ్చలవిడిగా బోర్లు



**-వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతున్న రెవెన్యూ సిబ్బంది...**

**నిజాంపేట్, నవంబర్ 22 (మన వార్త ప్రతినిధి రాజు)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అక్రమంగా బోర్లు వేస్తూ వాల్టా చట్టాన్ని తుంగలోకి వదిలేస్తు బోరు యాజమానులకు నిజాంపేట్ రెవెన్యూ సిబ్బంది అండ, దండలు పుష్కలంగా అందిస్తుంది. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో నిత్యం పదుల సంఖ్యలో బోర్లు వేస్తున్నాప్పటికి అధికారులు మాత్రం చూసి చూడనట్టు పడిలేస్తున్నారు. ప్రగతి నగర్ వాసవి లేఅవుట్ కొమరం భీం పార్క్ పక్కన (టి ఎస్ 05 ఈ ఎల్ 8226) మరియు (టీఎస్ 05 ఈ ఎల్ 8244) వాహనం గల బోరు యజమాని, బోరు వేస్తున్నారని సమాచారం వున్నప్పటికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికులను విస్మయానికి గురి చేసింది. నిత్యం ఎన్నో బోర్లు వేస్తున్నాప్పటికి ఆ అధికారికి సమాచారం వున్న కూడ ముందుగానే మామూళ్లు ముట్టడం, వలనే చర్యలు తీసుకోవడం లేదన ప్రజలు భావిస్తున్నారు. భూగర్భ వనరులను రక్షించే అధికారులే భరోసా అందించడంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం జరుగుతుంది. బోరు వేసే ముందు అధికారులకు ముట్టవలసినవి మొదుటున్నాయని అందుకే సమాచారం వున్నప్పటికి చర్యలు తీసుకోవడంలో ప్రయత్నాలు జరుగడం లేదని స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే రానున్న కాలంలో భూగర్భ వనరులు అనేవి లేకుండా పోతాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తునారు..

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి...



**నవంబర్21. న్యూస్ తెలంగాణ**

ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి.విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక క్రీడా రంగాలలో రాణించి విద్యను అభ్యసిస్తున్న పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోరారు. నియోజకవర్గంలోని తెలకపల్లి మండల కేంద్రంలోని కేకే రెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో సన్మానించారు విద్యార్థులను మరియు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. మల్టీపర్పస్ అగ్రికల్చర్ ఆపరేషన్ రంగంలో విద్యార్థులు రోహిత్ తేజ సాయి సాత్విక్ లు ప్రతిభను చాటడం హర్షనీయమని మరింత ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఉపాధ్యాయులు నరేందర్ మరియు కిరణ్ కుమార్ లను ఆయన అభినందించారు ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ కార్తీక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## రైతులను ఇబ్బందికి గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**శాయంపేట నవంబర్ 22 (మన వార్త)** రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నదని భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి ఆరోపించారు.శుక్రవారం గోవిందపూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసి శ్రావణ్ కుమార్ స్వాతిల కుమార్తె వర్షిని నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ భూసేకరణకు వ్యతిరేకంగా రైతులు తిరగబడితే వారిని పోలీసులు తీవ్రంగా కొట్టారని అన్నారు.మాజీ శాసనసభ్యున్ని అన్యాయంగా అరెస్టు చేయడం దారుణం అన్నారు.కొంతమంది రైతులను కూడా జైలుకు పంపించిన దుర్మార్గ పాలన రేవంత్ రెడ్డిది అని అన్నారు. మహబూబాబాద్ లో ధర్నాకు పర్మిషన్ లేకుండా చేసినట్లు తెలిపారు.చివరికి కోర్టును ఆశ్రయిస్తే పర్మిషన్ ఇచ్చినట్టు తెలిపారు.కనీసం నిరసన తెలిపే అధికారం లేకుండా చేస్తున్నారని అన్నారు.ప్రతిపక్ష పార్టీలను ఇబ్బంది పెడితే ప్రజలే ప్రతిపక్షం అవుతారని హెచ్చరించారు.పరిపాలన మీద దృష్టి పెట్టాలె తప్ప, ప్రతిపక్ష పార్టీలను టార్గెట్ చేయడం సరికాదన్నారు.మాజీ సర్పంచులు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం,మాజీ సర్పంచ్ ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ దైనం పెల్లి సుమన్,యూత్ అధ్యక్షులు మోహన్,నాయకులు లక్ష్మారెడ్డి, పోతు రమణారెడ్డి కరుణ్ బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన చిట్యాల శ్రీనివాస్



**గజ్వేల్ నవంబర్ 22(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామ యువ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ నాయకుడు చిట్యాల శ్రీనివాస్ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా కేసీఆర్ ను ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని , మమ్మల్ని ఆత్మీయంగా పలకరించి నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించాలని అన్నారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి: ఎమెల్సీ శంభీపూర్ రాజు



**దుండిగల్, నంబర్ 22 (మన వార్త ప్రతినిధి రాజు )**
మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు,ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు మరియు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా వివిధ శుభకార్యాలు, అయ్యప్ప స్వామి మహా పాడి పూజలకు హాజరు కావాలని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలి



**–ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి...**

**శంకరపట్నం,నవంబర్ 22 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
బీసీ,ఎస్సీ,ఎస్టీ,ఈబీసీ ప్రజలకు ప్రభుత్వ మిగిలిన భూమిని పంపిణీ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాళ్ల నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం తహసీల్దార్ భాస్కర్ కి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలకు విద్యా,వైద్యం,ఉపాధి ఇల్లు,భూమి అనే ఐదు డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐదు డిమాండ్లకు బడ్జెట్లో కేటాయింపులు చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల అధ్యక్షుడు యమునూరి ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కోశాధికారి అన్నారం బాబు, నరసయ్య, నవీన్ సురేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం

**రుద్రంగి, నవంబర్ 22: (మన వార్త ప్రతినిధి కంటే స్వామి)** రుద్రంగి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియామకం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం జీవో జారీ చేసింది. రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ గా బోజ్జ మల్లేశం, డైరెక్టర్లుగా అమరబండ సాయికుమార్, గుగులోత్ గజన్, ఎసారి శ్రీనివాస్, కారీం అబ్దుల్, బానాల లావణ్య, మర్రి కిషన్, అల్లూరి సంతోష్, ఇందూరి మధు, గోపిడి రవీంధర్, ఎనుగుల లచ్చిరెడ్డి, నాగురం శంకరయ్య, మాడిశెట్టి ప్రభాకర్లను నియమించినట్లు తెలిపారు. రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి...




**–జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్...**

**జగిత్యాల, నవంబర్ 22(మనవార్త సాకేత )**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పోరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ బి , సత్య ప్రసాద్ ఆదేశించారు. గొల్లపెల్లి మండల కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతి బాపులే బిసి వెల్ఫేర్ %డ% జూనియర్ (బాలికల) కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి భోజనం. అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలో అన్ని వసతులు, సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని ప్రిన్సిపాల్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం కిచెన్, స్టోర్ రూమ్ వంట గదిని పరిశీలించారు. నాణ్యమైన కూరగాయలు సరుకులు బియ్యాన్ని అందించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్ , బి సి వెల్ఫేర్ సాయి బాబా, ఎమ్మార్వో వరందన్ , ఎంపీడీవో , మండల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత జయంతి మహోత్సవానికి ముఖ్యఅతిథిగా కోలన్ శ్రీనివాస రెడ్డి

**నిజాంపేట్, నవంబర్ 22(వార్త ప్రతినిధి రాజు)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యోగా గురువు కే మల్లేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి ది.08.12.2024 రోజున జరగనున్న భగవద్గీత జయంతి మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది.

# కొండగట్టు వద్ద రెండు లారీలు ఢీ



**జగిత్యాల, నవంబర్22(మనవార్త సాకేత )**
కరీంనగర్–జగిత్యాల రహదారి పై కొండగట్టు వద్ద రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. లారీల ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యాయి. అందులో ఇద్దరు ఇరుక్కుపోగా.. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది జేసీబీల సాయంతో బయటకు తీశారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా, ప్రస్తుతం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## కాకతీయ యూనివర్సిటీలో ఘనంగా వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలు



**హనుమకొండ నవంబర్ 22(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ లో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బైరపాక ప్రశాంత్ మరియు టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర మాట్లాడాతూ తెలంగాణ ఉద్యమకారుడు,బడుగు బలహీన వర్గాల నాయకుడు దాస్యం వినయ భాస్కర్ అని, తెలంగాణ ఉద్యమ సమయంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు అండగా ఉన్నారని,ఆనాడు సీమాంధ్ర నాయకుల కుట్రలను తిప్పి కొట్టడంలో ముఖ్య భూమిక పోషించారూ అని, యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో వినయ్ భాస్కర్ ఎప్పుడు ముందుంటారని, విద్యార్థి విభాగం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని, పేద ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన నిబద్ధత తో పనిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి కోఆర్డినేటర్ ఆరూరి రంజిత్, రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, గొల్లపల్లి వీర స్వామి,బిఆర్ఎస్వి కేయూ నాయకులు పస్తం అనిల్, రత్నం అశోక్, రోహిత్, మూదుసాని, మహమ్మద్,కిరణ్, రాము, పవన్, తదితరులు పాల్గొన్నారు..

## సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్న కోమారి వీర హనుమంతరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 22 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దేగల మడుగు గ్రామంలో సిపిఐ పార్టీ 2025 సంవత్సరం సభ్యత్వం నమోదు 50 మందికి మరియు సుజాతనగర్. గ్రామపంచాయతీ పరిధిలో 150 సభ్యత్వాలు పూర్తి చేసి సిపిఐ పార్టీ సంయుక్త కార్యదర్శి కొమారి వీర హనుమంతరావుకు దేగల మడుగు గ్రామ శాఖ తరపున ఇవ్వడం అయినది ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు జోనబోయిన కొమరయ్య పోడియాల ఆనంద్ గోసుల రామచంద్రు ఏనుగుల నరేంద్రబాబు హరిబాబు తదితరులు పాల్గొని 200 మంది సభ్యత్వం పూర్తి చేసి ఇచ్చినందుకు దేగల మడుగు గ్రామ శాఖ మరియు సుజాతనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిచేసి జిల్లా కార్యదర్శి ఎస్కె షామీర్ పాషా గారికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భూక్యా దస్రుజిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు మండల నాయకులు బొడ్డు కేశవరావు వీర్ల దుర్గాప్రసాద్ కసర బోయిన వెంకన్న జిల్లా రైతు సంఘం అధ్యక్షులు తాళ్లూరు పాపారావు గడ్డం రాజేందర్ ఈ కార్యక్రమంలో సుజాతనగర్ నాయకులగూడెం పంచాయతీ నాయకులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# టి జే ఎం యు రాష్ట్ర అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 22 (మన వార్తా ప్రతినిధి )**
ఈరోజు బాబు క్యాంపు లోని ఫ్రిడ్డు బేకరీ యందు తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఐ ప్రభాకర్ రావు జన్మదిన వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జర్నలిస్టు మీడియా యూనియన్ అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మీడియా యూనియన్ ని వ్యవస్థాపకులు పోరాటం జర్నలిజం వృత్తికే వన్నెతెచ్చారని యూనియన్ ఏర్పాటు చేసినప్పటి నుండి ప్రభుత్వంపై పాత్రికే పాత్రికేయుల సంక్షేమం కోసం అనేక సభలు సమావేశాలు నిర్వహిస్తూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోతూ తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ని రాష్ట్రవ్యాప్తంగా వ్యాప్తింపజేస్తూ నేషనల్ యూనియన్ జర్నలిజం ఆఫ్ ఇండియా అనుబంధంగా ఏర్పాటు చేసి బలమైన కమిటీలు వేస్తూ పాత్రికేయ సంక్షేమం కోసం పాటుపడుతున్నారని వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొప్పుల రమేష్ చీఫ్ అడ్వైజర్ గుమలాపురం సత్యనారాయణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల పాల్గొన జిల్లా జాయింట్ సెక్రెటరీ నరసింహారావు నియోజకవర్గ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ పట్టణ అధ్యక్షులు ఇంకా తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# జగిత్యాల వాసికి విశిష్ట అవార్డ్...



**జగిత్యాల, నవంబర్ 22 (మనవార్త )**
జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ విద్య వేత్త గంప నారాయణ చిన్న కుమారునికి ఐ పి జీ ఏ 2024 కు గాను ప్రొపెసినల్ ఎక్సలెన్సు అవార్డ్ వచ్చినది ఈ అవార్డ్ ప్రతి సంవత్సరం నిష్ణాతులైన ఫార్మసి ఉపాధ్యాయులలోకెల్లా అత్యుత్తమ ఉపాధ్యాయుని అప్లికేషన్ పద్ధతి ద్వారా ఫార్మసీ విద్య ఎదుగుదలకు దోహద పడిన ఉపాధ్యాయులకు ,ప్రచురించిన రీసెర్చ్ పేపర్లు మరియు టెక్స్ట్ బుక్స్ నేషనల్ , ఇంటర్ నేషనల్ కాన్ఫరెన్సులలో పాల్గొనడం ప్రాతిపదికగా తీసుకొని అవార్డ్ ఇవ్వడం జరుగుతుంది. ఈ అవార్డ్ ఈ సంవత్సరం కు గాను జగిత్యాల పట్టణానికి చెందిన డా. గంప విజయ్ కి రావడం ఆనంద దాయకం అని వారి మిత్రులు సంతోష పడుతున్నారు. డాక్టర్ గంప విజయ కుమార్ ఒక ప్రముఖ ఫార్మసీ విద్యావేత్త మరియు పరిశోధకుడు, ఔషధ శాస్త్రాలలో తన వినూత్న రచనలకు ప్రసిద్ధి చెందారు. డాక్టర్ గంప యొక్క విద్యా నేపథ్యం బ్యాచిలర్ ఆఫ్ ఫార్మసీ, మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ బయోటెక్నాలజీ మరియు పి హెచ్ .డి బయోటెక్నాలజీలో డాక్టర్ గంపా యొక్క పరిశోధనా నైపుణ్యంలో విశ్లేషణాత్మక పద్ధతి అభివృద్ధి, ప్రోటీన్ మోడలింగ్, మ్యూకోఅడెసివ్ సంశ్లేషణ మరియు చిరల్ డ్రగ్ మాలిక్యూల్స్ ఎంజైమాటిక్ సంశ్లేషణ ఉన్నాయి. అతను ప్రతిష్టాత్మక శాస్త్రీయ పత్రికలలో 450 పరిశోధనా పత్రాలను ప్రచురించాడు మరియు అనేక జాతీయ మరియు అంతర్జాతీయ సమావేశాలలో సమర్పించాడు. నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు (2023), బెస్ట్ టీచర్ అవార్డ్ (2022), హెచ్ ఓ డి ఆఫ్ ది ఇయర్ (2021), ఎక్సలెన్స్ ఇన్ రీసెర్చ్ అవార్డ్ (2020), ఎంపవర్ ఫార్మసిస్ట్ అవార్డు (2019) వంటి అనేక అవార్డులు మరియు ఫెలోషిప్‌లతో డాక్టర్ గంప విజయాలు గుర్తించబడ్డాయి. -20), మరియు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు (2019). డాక్టర్ గంప 10 మందికి పైగా పిహెచ్‌డిలకు మార్గదర్శకత్వం వహించారు. విద్వాంసులు మరియు ఎనిమిది పాఠ్యపుస్తకాలను రచించారు, విద్య మరియు పరిశోధన పట్ల అతని నిబద్ధతను ప్రదర్శిస్తారు. డాక్టర్ గంప అనేక జాతీయ సెమినార్‌లను నిర్వహించారు మరియు పరిశ్రమలు మరియు అంతర్జాతీయ సంస్థలతో కలిసి పనిచేశారు, వృత్తిపై తన ప్రభావాన్ని మరింత పటిష్టం చేశారు. డా. గంప ఆరోగ్య సంరక్షణలో శ్రేష్ఠత మరియు ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందిస్తూ, తరువాతి తరం ఫార్మసీ నిపుణులను ప్రేరేపించడానికి మరియు మార్గదర్శకంగా ఉండటానికి కృషి చేశారు. ప్రస్తుతం, డాక్టర్ గంప తెలంగాణ, హైదరాబాద్‌లోని కెజీఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, ఫార్మసీ విభాగం ప్రొఫెసర్ మరియు ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. ఫార్మసీ విద్య మరియు పరిశోధనలో శ్రేష్ఠతకు అతని నిబద్ధత భవిష్యత్ తరాలకు చెందిన ఫార్మసీ నిపుణులకు స్ఫూర్తినిస్తూ వృత్తిపై గణనీయమైన ప్రభావాన్ని చూపింది.

## గ్రాండ్ ఫార్మ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ బాడీ మీటింగ్ లో పాల్గొన్న



**–మాజీ కూన శ్రీశైలం గౌడ్.....**

**దుండిగల్, నవంబర్ 22 (మన వార్త ప్రతినిధి రాజు)**
దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గ్లాండ్ ఫార్మా ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ బాడీ మీటింగ్ లో పాల్గొన్న యూనియన్ అధ్యక్షులు, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ . ఈ సందర్భంగా శ్రీశైలం కూడా మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో మాట్లాడి పరిష్కరిస్తానని, ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటానని కార్మికుల సమస్యలపై పోరాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, నరేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రమాదేవి మరియు కార్మికులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా డీఈవో బదిలీ



**జగిత్యాల, నవంబర్ 21 (మన వార్త ప్రతినిధి సాకేత)**
జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి జగన్ మోహన్ రెడ్డి విధుల నుండి బదిలీ అయ్యారు. ఆ స్థానంలోకి విద్యా శాఖ అధికారిగా రాము నియామకమయ్యారు.

# అంతరాష్ట్ర దొంగ అరెస్టు...




**-25 లక్షల విలువగల 37 తులాల బంగారం, 8 తులాల వెండి, ఒక టీవీ స్వాదినం..**
**-ఏసిపి దేవేందర్ రెడ్డి..**

**హసన్ పర్తి నవంబర్ 22(మనవార్తప్రతినిధి ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** రాత్రి పూట ఇళ్ళలో దొంగతనాలు చేసే అంతరాష్ట్ర దొంగను శుక్ర వారం కేయూ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన నిందితుడి నుండి 25 లక్షల విలువగల 37 తులాల బంగారం, 8 తులాల వెండి, ఒక టీవీ స్వాదినం చేసుకున్నట్లు హనుమకొండ ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం కేయూ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనుమకొండ ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి నేరస్తుడి వివరాలను వెల్లడిస్తూ, నేరస్తుడు అయిన మాలోత్ హత్యా ఏ చిరంజీవి ఏ రమేశ్ తండ్రీ పేరు హన్జరియ, వయస్సు 37 సంవత్సరాలు, కులం లంబాడ, వృతీ ట్రాక్టర్ డ్రైవర్, వడ్డేపల్లి చర్చి, హనుమకొండలో నివాసం ఉంటునాడు. నడిగడ్డ తండా చెన్నారావుపేట్ మండలం, వరంగల్ జిల్లా, కానీ వృత్తి రీత్యా ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ హనుమకొండలోని వడ్డేపల్లి చర్చి వద్ద నివాసం ఉంటున్నాడు. ఈ నేరస్తుడు గతములో తిరుపతికి వెళ్లి అక్కడ అనుమాన స్పదముగా అరెస్ట్ అయ్యాడు. ఆ తరువాత పెళ్లి చేసుకొని నడిగడ్డ తండ చెన్నారావుపేట్ మండలము నుండి 15 సంవత్సరాల క్రితం వడ్డేపల్లికి వచ్చి ఇక్కడ కిరాయికి ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్ గా, కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. వచ్చే కూలి డబ్బులు తన వ్యసనాలకు సరిపోక దొంగతనాలు చేయడము మొదలు పెట్టడు. ట్రాక్టర్ డ్రైవర్ గా కూలీ పనికి వెళ్ళినప్పుడు తాళాలు వేసిన ఇళ్లను గమనించి దొంగతనాలు చేసేవాడు. ఇదేవిధంగా 2019 నుండి ఇప్పటి వరకు మొత్తము (11) దొంగతనాలు కేయూసీ, ఇంతేజార్గంజ్, మడికొండ, స్టేషన్ ఘనపూర్ పోలీసు స్టేషన్ల పరిధిలో చేశాడు. దొంగిలించిన సొత్తు నుండి తన జల్సాలకు, వ్యక్తీగత అవసరాలకు వాడుకోగ మిగిలిన సొత్తును తన వద్ద దాచీ పెట్టుకున్నాడు. ఈ దొంగతానల పై అప్రమత్తమైన పోలీసులు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి పోలీసులకు అందుబాటులో అన్న టెక్నాలజీని వినియోగించి నిడుతుడిని గుర్తించారు. శుక్ర వారం తన వద్ద ఉన్న దొంగ సొత్తును వరంగల్ ప్రాంతములో బంగారు షాపులలో అమ్ముటకు వెళుతుండగా కేయూసీ క్రాస్ రోడ్డు వద్ద పోలిసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా మాలోత్ హత్యా తన చేతిలో ఒక సంచి పట్టుకొని అనుమాన స్పదముగా వెళు తుండగా అతనిని పట్టుకొని విచారించగా తను చేసిన నేరాలు ఒప్పుకున్నాడు. వెంటనే ఈ వ్యక్తిని మధ్యవర్తుల సమక్షంలో విచారించి తన వద్ద ఉన్న వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో చేసిన (11) కేసులకు చెందిన దొంగ సొత్తు 37 తులాల బంగారం, 8 తులాల వెండి, టివి స్వాదీనం చేసుకున్నారు. ఈ కేసులను ఛేదించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, కేయూసి ఇన్స్పెక్టర్ సుంకరి రవి కుమార్, సిసిఎస్ సిబ్బంది, ఏఎస్ఐ శివకుమార్, హేడ్ కానిస్టేబుల్లు మున్న, వేణు గోపాల్, కానిస్టేబుల్ సదానందం, కేయూసి క్రైమ్ సిబ్బంది హేడ్ కానిస్టేబుల్లు నర్సింగరావు, అహ్మద్ పాషా, కానిస్టేబుల్ రవి ప్రసాద్ లను ఏసిపి దేవేందర్ రెడ్డి అభినందించారు.

## ఘనంగా దాస్యం వినయ్ భాస్కర్ పుట్టినరోజు వేడుకలు



**హసన్ పర్తి నవంబర్ 22 (మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** హన్మకొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ చీఫ్ విప్ మాజీ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ జన్మదినం పురస్కరించుకుని హన్మకొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ బాలసముద్రం కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ హాసన్ పర్తి మండల అధ్యక్షులు బండి రాజీని కుమార్, పోలపల్లి రామ్మూర్తి,బుద్దె వెంకన్న,జి డబ్లు ఎంసీ 65 వ డివిజన్ యూత్ అద్యక్షులు దామెర సాగర్ మరియు పార్టీ శ్రేణులు దాస్యం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మన వార్త కథనానికి స్పందన...


వార్త
రాజన్న ఆలయ ప్రాంగణంలో
భక్తుల సమస్యలకు దేవుడే దిక్కా...!

**వేములవాడ నవంబర్ 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే భక్తుల వాహనాలు డ్రైనేజీలో ఇరుక్కుని ఇబ్బందులు పడుతున్న విషయమై రాజన్న ఆలయ ప్రాంగణంలో భక్తుల సమస్యలకు దేవుడే దిక్కా అనే శీర్షికన ప్రచురించిన వార్తకు స్పందించిన ఆలయ అధికారులు డ్రైనేజీ పైకప్పులను ఏర్పాటు చేసి భక్తులు వారు ప్రయాణించే వాహనాలకు ఎలాంటి ఇబ్బందులేకుండా చేశారు. వార్తకు తక్షణమే స్పందించి డ్రైనేజీ పైకప్పులను ఏర్పాటుచేసిన ఆలయ అధికారులకు భక్తులు కృతజ్ఞతలతో పాటు వార్తను ప్రచురించిన మన వార్త యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

## విద్యా సంబంధిత రిపోర్టులను సకాలంలో పూర్తి చేయాలి భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 22 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం విద్యా సంబంధిత రిపోర్టులను మండల విద్యాధికారులు సకాలంలో పూర్తి చేయించాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెంలోని ఆనందగని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని మాట్లాడారు. విద్యా శాఖ ప్రగతిని తెలియజేసే ప్రతి రిపోర్ట్ ను ఇచ్చిన గడువులోగా పూర్తి అయ్యేలా బాధ్యత వహించి మండలంలోని ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులచే అప్డేట్ చేసే విధంగా మండల విద్యాధికారులు చూడాలని సూచించారు. ఇకముందు ప్రతి సోమవారం మండల స్థాయిలో అన్ని రిపోర్ట్ లను అప్డేట్ చేసుకొని జిల్లాకు సబ్మిట్ చేయాలని సూచించారు. ముఖ్యంగా లో విద్యార్థుల వివరాలు అప్డేట్ చేయడం, పాఠశాలలో మౌలిక వసతులను పారదర్శకంగా నమోదు అయ్యేలా చూడటంతో పాఠశాలలకు ప్రభుత్వం ద్వారా రావలసిన అన్ని రకాల సదుపాయాలు సకాలంలో కల్పిస్తారని తెలిపారు. అదే విధంగా ప్రతి విద్యార్థి లో ఆధార్ నంబర్ ఎంటర్ చేసి, అపార్ ఐడి జెనరేట్ చేయాలని సూచించారు. ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ ను ప్రతి పాఠశాలలో నమోదు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ పోర్టల్ లో యూనిఫాం డేటాను అప్డేట్ చేయాలని, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ రిపోర్ట్ లను స్కూల్ ఎడ్యుకేషన్ పోర్టల్ లో అదే రోజు అప్డేట్ చేయాలని కోరారు. ప్రశస్త యాప్ ద్వారా విద్యార్థులను స్క్రీనింగ్ చేసి రిపోర్ట్ అప్డేట్ చేయాలని, విద్యాంజలి పోర్టల్ లో అన్ని పాఠశాలలను రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. డిసెంబర్ 3న జరిగే నాస్ పరీక్ష విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. పై అన్ని విషయాలపై మండలం వారీగా రివ్యూ చేసి ప్రతి వారం మండలం వారీగా ప్రోగ్రెస్ తనకు తెలియజేయాలని అన్నారు. ఈ రివ్యూ లో జిల్లా విద్యాధికారి ఎం.వెంకటేశ్వరచారి, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ సైదులు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## అన్న సమారాధనకు మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డిని ముఖ్య అతిథులుగా ఆహ్వానించిన మేకల నాగేష్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేయర్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని మరియు కోలన్ గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ నాగదేవత ఆలయ ధర్మకర్త మేకల నాగేశ్,మరియు సభ్యులు. ఈ సందర్భంగా వారి ఆద్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా కార్తీక అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది.

# వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రొండి రాజు నియామకం





**-వైస్ చైర్మన్ గా వేములవాడ పట్టణానికి చెందిన కనికరపు రాకేష్.....**
**-12 మంది సభ్యులతో నూతన డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు....**
**వేములవాడ నవంబర్ 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

కష్టకాలంలో పార్టీని నమ్ముకున్న వారికే పదవులను కట్టబెట్టి కార్యకర్తలు నాయకుల్లో రెట్టింపు ఉత్సాహాన్ని నింపారు స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్. నేడు వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్ గా నాగయ్య పల్లి గ్రామానికి చెందిన రొండి రాజు, వైస్ చైర్మన్ గా కనికరపు రాకేష్ ను నియమించారు. 12 మంది సభ్యులతో మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఏర్పాటు చేశారు. ఇందులో రాగిరి రాజు, ఖమ్మం గణేష్, పాలకుర్తి పరశరాములు, వస్తాది కృష్ణ ప్రసాద్, మానుపాటి పరశురాములు, షేక్ సబీర్, మ్యాక స్రవంతి, కత్తి కనకయ్య, చెరుకు శంకరయ్య, గుర్రం విద్యాసాగర్, ధైత కుమార్, చీకోటి నాగరాజు లను నియమించారు. దీంతో నూతన పాలకవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# దేవకీ నందన వాసుదేవ..

## మహేశ్‌బాబు మేనల్లుడి సినిమా ఎలా ఉందంటే




మహేశ్‌బాబు మేనల్లుడు, గల్లా జయదేవ్ తనయుడు అశోక్ 'హీరో' చిత్రంతో పరిచయమయ్యారు. ఆ సినిమా ఫలితమెలా ఉన్నా.. తన నటనతో మాత్రం ఫర్వాలేదనిపించారు.రెండో సినిమా కోసం కమర్షియల్ కథని ఎంచుకున్నారు. 'దేవకీ నందన వాసుదేవ'గా వచ్చిన ఈ చిత్రానికి 'హనుమాన్' దర్శకుడు ప్రశాంత్ వర్మ కథ అందించడం, అది కూడా పురాణాలతో ముడిపడిన కథ కావడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఎలా ఉందో తెలుసుకుందా పదండి.కథేంటంటే కంస రాజు (దేవదత్త నాగే) క్రూరమైన మనస్తత్వమున్న వ్యక్తి. ఊళ్లో అతని అరాచకాలకు అడ్డే లేదు. కనపడిన భూములన్నీ తనవే అంటాడు. కాదంటే ప్రాణాల్నే తీసేస్తాడు. కాశీ సందర్శనకు వెళ్లినప్పుడు అక్కడ ఓ అఘోరా చెప్పిన మాటతో తన సొంత బావనే చంపేస్తాడు. తన చెల్లెలు (దేవయాని)కి పుట్టబోయే మూడో సంతానం నుంచి ప్రాణగండం ఉందని అఘోరా చెప్పడంతో, ఆమెని ఒక సంతానానికే పరిమితం చేయాలని ఆ దారుణానికి ఒడిగడతాడు. కంసరాజు చేసిన పాపం అతన్ని జైలు ఊచలు లెక్కపెట్టాల్సిన పరిస్థితికి దారితీస్తుంది. కొన్నేళ్ల జైలు జీవితం తర్వాత కంసరాజు జైలు నుంచి బయటికొచ్చేస్తాడు. అప్పటికే తన చెల్లెలికి పుట్టిన బిడ్డ సత్య (మానస వారణాసి) పెరిగి పెద్దదవుతుంది. కృష్ణ (అశోక్ గల్లా)తో ప్రేమలో పడుతుంది. ఆ ఇద్దరి ప్రేమాయణం కంసరాజుకి తెలిసిందా? లేదా? సత్య కుటుంబానికి సంబంధించిన పూర్తి విషయాలు కృష్ణకు ఎప్పుడు తెలిశాయి? తెలిశాక అతను ఎలా స్పందించాడు? కంసరాజు చెల్లెలు దాచిపెట్టిన అసలైన రహస్యం ఏమిటి?తదితర విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.